# ముసలం

కొడవటిగంటి కుటుంబరావు



## "నువ్వేమీ కంగారుపడకు! నే చెబుతాగా?" అన్నాడు సీతప్ప అదిరిపోతూ.

### ఆయన కళ్ళు పెద్దవిగా ఉన్నాయి. మొహాన చెమటలు దిగ్గారుతున్నాయి. మండు వేసవిలోలాగా.

"ఏమిటండీ? ఏమయింది?" అన్నది రావమ్మ. దడ పుట్టుకొస్తూ.

"మరేంలేదు. అబ్బిని ఉద్యోగంలోంచి తీసేశారుట. ఇరవయ్యేళ్ళుగా అక్కడ ఉంటున్నట్టు సర్టిఫికేటు పుట్టించరా అని నేను వాడితో అప్పుడే చెప్పాను."

"ఎప్పుడు చెప్పారు? మీరనేది నాకేమీ బోధపట్టంలేదు. వాడి ఉద్యోగం పోతే కోడలూ, పిల్లలూ ఎంగాను? హయ్యో, హయ్యో! నిక్షేపంలాంటి ఉద్యోగం! ఎందుకు పోయిందిటా?"

"ఆంధ్రా విడిపోదామంటున్నారుకాదూ? అదేమంటారూ? ముల్కీ!" అన్నాడు సీతప్ప పూనకం వచ్చినప్పుడు సీతప్ప కిరసనాయిలు ఇవ్యాలాగా ఎంతైనా సాగిపోతాడు గాని, ఎవన్నా ఎవరించాలసొస్తే అవతలి మనిషికి విషయం అంతుచిక్కేటట్టు మాట్లాడేలేడు.

"ఏమిటండీ మీరంటుంటా? ముల్కీ ఏమిటి మధ్యని?"

ఒక్క మాట మీదనయితే సీతప్ప అనర్గళంగా లెక్చరియ్యగలడు - విషయం -యితే మరి అడక్కండి.

"ఇప్పుడు నువ్వన్నావా? నువు నిజాం రాష్ట్రంలో పుట్టిపెరిగావంటే నువు ముల్కీ. నీ కక్కడ ఏ వుద్యోగవడుగు. వెంటనే ఇచ్చేస్తాము నువు విన్నో మొన్నో సికిందరాబాదో, హైదరాబాదో చేరి ఉద్యోగం అడిగావనుకో. లేదు పొమ్మనమంటారు. అది అక్కడి ఆనవాయితీ మరి." అంటూ సీతప్ప హారంలోకి రాసాగాడు.

"మరి మన అబ్బికి సికింద్రాబాదు పోకుండానే ఉద్యోగవయింది కాదుటండీ?" అన్నది రావమ్మ. తన మొగుడు తప్పు విన్నుంటాడనుకుని.

"అందుకే ఇప్పుడీబెడదంతా వచ్చిపడింది. ఆ గాంధీ, నెహ్రూల ధర్మవా అంటూ—చచ్చి ఏ లోకానున్నారో! దేశం సొహంతరం అయాక, మీ ముల్కీలూ, గిల్కీలూ చెల్లవుపొమ్మనటాంటూ ఎడాపెడా ఉద్యోగాలిచ్చేశారు. అక్కడ చదువుకున్న వాళ్ళే వేరాయిరి. దేశవా ఎంతో పైకి రావాలిసుండె అంచేతా, మనోసత్యంలాంటి మెరికిల్లాటి వాళ్ళను పిలిపించి, మంచి మంచి ఉద్యోగాల్లో పెట్టేశారు. ఇదంతా చూసి నిజాం వాళ్ళకు కడుపుమండి "ముల్కీ ఉండాలిసిందే. ఆంధ్రులు అంటే మనవాళ్ళు తట్టా బుట్టా తీసుకుని ఉడాయించాలిసిందే!" అంటున్నారు. ఈరంధి వెనకోసారి సాగిందే! అది అప్పట్లో సంక్షేపవయింది. అయితే ఇప్పుడు మన వాళ్ళేమంటున్నారంటే, "మేవేం తక్కువతిన్నవాళ్ళవా ఏమిటి? మా ఆంధ్ర మాకు వేరే ఉండాలిసిందావాటాని పేఘ వుద్యవం సాగిస్తున్నారు. మరేం లేదుగాని, తెలంగాణానించి వేలాది కుటుంబాలు పారిపోయొస్తున్నాయి. ప్రాణభయం తప్పవిడిచి మరొకటి. మరోటీ కాదుగద! మన పొట్టి అయ్యంగారు రవ్వాయి — అబ్బితోపాటే పని చేస్తున్నాడుగదూ మరి? — అలా కిరాణా కొట్టు దగ్గిర కనిపించి, మనవాడి ఉద్యోగం పోయిందావటాని చెప్పాడు."

"పాపం, ఆ పిల్లాడి ఉద్యోగంకూడా పోయింది గావును!"

"అతనరవ్వాడు గాదామరి? అతని ఉద్యోగానికిఏమీ ఢోకాలేదు. నువు అరవగాని గుజరాతీగాని, హిందీగాని, పార్శీగాని, మరే దైనాగాని గాక నీకు ముల్కీ ఆక్షేపణలేదు. ఆంధ్రుడి వయావో? నడుబయటికి! అయ్యంగారి చిన్నవాడు సెలవుమీదొచ్చాడు. అదినున్నా, ఆ తెలంగాణావాళ్ళ గోడల మీద తెలుగు ఆడవాళ్ళను గురించి మరీ దారుణంగా. ఏకంగా బూతులే రాసేస్తున్నా

రుట. తెలుగు ఆడాళ్ళు తిలా. బ్లోక్ రావటానికి ధడుచుకు చస్తున్నార్ట!"

"మన కోడలుకు మహా సాహసం! అదుపులో ఉండే మనిషైనా కాదు. ఎన్నెన్ని పడరాని మాటలు పడుతున్నదో ఏమిటో మరి! అన్నట్టు ఇంత జరిగితే అబ్బిగాడు ఉత్తరం ముక్క రాశాడు కాదేం? వాణ్ణి అసలు సంగతి రాయమని, అది నిజమైతే వెంటనే సకుటుంబంగా వచ్చెయ్యమని ఒక్క ముక్క రాద్దురూ!" అన్నది రావమ్మ ఆందోళనపడిపోతూ.

"అవుననుకో!" అంటూ సీతప్ప లేచి ఓ అయిదు నిమిషాలు చత్వారం జోడు కోసం వెతుక్కుని, మరో అయిదు నిమిషాలు తెల్లకాయితం కోసం వెతుక్కుని "శ్రీరామ సహాయం" అని రాశాడో లేదో పోస్టువాడి కేక వినిపించింది.

ఉత్తరం సోమిదేవినుంచి కార్డుముక్క. సత్యం పెళ్ళాం పిల్లలతో సహా రాజమండ్రి వచ్చార్ట. వాడి ఉద్యోగం సాంతం ఊడిపోలేదుట. వాడి పై ఆఫీసరు వాణ్ణి నెల్లాళ్ళు సెలవు పెట్టి ఊరికెళ్ళిపొమ్మని సలహా ఇచ్చాట్ట. "ఆయన మా వారికి ఆప్తస్నేహితుడుగదా! అంచేత ఆపాటి సహాయం చెయ్యగలిగాడు" అని రాసింది సోమిదేవి. ఇంకా సీతారత్నం తల్లికి కాళ్ళవాపు అనీ, సీతాపతిగారికి జాండిస్ వచ్చి నయమయిందనీ, ఇలాటి సమాచారం కూడా రాసింది. తను పిల్లలిద్దరూ బాగానే ఉన్నారనీ, చిన్నదానికి టీకాలు వేయించారనీ రాసింది.

"చూశారా. చూశారా? వాడు అక్కడ రైలెక్కి ఇక్కడ దిగొచ్చుగదా, రైళ్ళు [illegible]గ రాజమండ్రీ పోతవేమిటీ? తన ఉద్యోగం విషయం ఒక్క కార్డుముక్కయినా రాయకపోవడమేమిటి? వాడు మనమీద ఇలా శీతకన్ను వేస్తాడనుకోలేదు సుమండీ." అన్నది రావమ్మ.

"అదే పొరపాటు! తన ఉద్యోగం పోయిందని మనమనుకుని పోగలమనే వాడు ఉత్తరముక్క రాయకుండడు. బోధపడింది గనూ? మనమంటె హడలిపోయాంగాని, వాడికి ఉద్యోగం పోయిందన్న భయమే లేదనుకో. అవతల కొండంత బావగారు అండనుండటమేమిటి — మనవాడి ఉద్యోగం పోవటమేమిటి? కల్లో కూడా అనుకోరాదంటేనూ! ఇహ, వాడు ఇక్కడికి తిన్నగా చక్కా రాకుండానున్నూ అగచాట్లు పడి రైళ్ళు మారి రాజమండ్రికే ఎందుకు పోతాడూ అని గదా నీ ప్రశ్న? దానికీ, అబ్బో. బోలెడంత కారణముంది. హనుమంతుడేమిటోనున్నూ లంకలో వాలుతూనే రాక్షస సంహారమూ. లంకా దహ



సమూగ్రంగా చేసేమంటు సీతమ్మవారి కోసం వెతికిన తీరుగానే. మనవాడు ముందు తన బావగార్ని కలుసుకుని తన ఉద్యోగపుపరిస్థితులన్నీ అరటిపండొలిచినట్టు చెప్పాలిగదా? అత్తవారి కోడలు. ఎంత లేదన్నా పుట్టింటికి ఎప్పుడు చేరుదామా. తన వాళ్ళని ఎప్పుడు చూద్దామని, ఆ పాండవులు అజ్ఞాత పరిసమాప్తి కోసం ఎదురుచూసిన విధంగా, ఎదురుచూస్తుంటుంది తప్ప విడిచి మరొహటి కాదుగదా? ఆ శీతాపతి. మన వియ్యపురాలూ బొత్తిగా చాయిలా మను షులై పోయారాయిరి. వాళ్ళకి మూడోతరం వాళ్ళనిచూడాలని తహతహ ఉండమా? మనం సోముదెవి పిలల కోసం ఎలా బెంగెట్టు కున్నావో చూస్తూనే ఉన్నావుగదటే పిచ్చి దానా? చూసూ ఉండు, మనవాడు రాజ మండ్రీ నుంచి అన్ని విషయాలూ రాయనే రాస్తాడు." అని సితప్ప తన కొడుకును పూరాగా సమర్థించేశాడు.

సితప్ప జోస్యం తప్పుకాలేదు. సత్యం రాజమండ్రి నుంచి ఉత్తరం రాశాడు కాని అందులో సీతప్ప అనుకున్న వార్తలేవీ లేవు. ఆంధ్ర ఉద్యమం గురించి ఉన్నది.

"అక్కడ మీకు వార్తలు అందు తున్నాయో లేదో తెలీదు. ఇక్కడ మా. ఇంకా అనేక ఊళ్ళలో సూపర్ బీభత్సంగా ఉంటున్నది. పి. ఆర్. పి. వాళ్ళు అంతటా ఆక్రమించుకు కూర్చున్నారు. మరి పేద జనం దుర్భరంగా జీవిస్తున్నారు. అందరికీ కష్టంగానే ఉన్నది. ఉద్యమంవాళ్ళుకూడా తక్కువ తినలేదు. వాళ్ళు కనిపించిన వాడినల్లా పట్టుకుని గొట్టి డబ్బు వసూలు చేస్తున్నారు. వాళ్ళు ఎప్పుడు ఎలా నాయకు లయ్యారో తెలీదు. డబ్బు వసూలు చేసే వాళ్ళలో ఇద్దరు పచ్చి తాగుబోతులూ, వ్యభి చారులూ అని, వాళ్ళు వసూలు చేసేదంతా వాళ్ళ సొంతానికే ఖర్చు చేసుకుంటున్నారు. ఊరేగింపులో చేరటానికీ, అరవటానికీ, తలలు పగలగొట్టించుకోవటానికీ మామూలు జనంకూడా వెనకాడకుండా వచ్చేస్తున్నారు. ఇదంతా కాంగ్రెసువాళ్ళ మధ్య తగాదా తప్ప ఇంకేమీ లేదని కొందరూ, భూస్వాములు సడిపే ఉద్యమమనీ కొందరూ. ఇదిసరియైన కమ్యూనిస్టుల చేతిలో పడితే మహారంజుగా ఉంటుందని కొందరూ అంటున్నారు. నన్ను బావగారు మరో చోటికి బదిలీ చేయించ టానికి చూస్తున్నారు..."

ఇలా సాగింది ఉత్తరం.

ఆంధ్ర. తెలంగాణాల వేర్పాటు గురించి అది మంచిదా, చెడ్డదా. సబబా కాదా. ఎటూ తేల్చుకోలేకపోయాడు. ఆయనకు ఇలాటి క్లిష్ట పరిస్థితులు సాధారణంగా ఏర్పడవు. ఇది క్లిష్టమా. క్లిష్ట మున్నదా అయికూర్చున్నది. తాను చేసే నిర్ణయం అబ్బిగాడిభవిష్యత్తుకు ఏమాత్రమూ అభ్యం తరకరంగా ఉండకూడదు. అందులో రాజ కీయంగా ఎప్పుడో కాలు వెయ్యటంగాని, తన పేరు ప్రఖ్యాతులకు భంగం తెచ్చు కోవటంగాని జరక్కూడదు. 'ఓహో. సితప్ప మాబాగా చెప్పాడు' అవటాన నలు గురూ అనుకునేటట్టుగా నున్నా ఉండాలి.


అటు చూడబోతేనేమో ఇందిరాగాంధి సపేమిరా. విభజనవల్లగా దవటానికి టున్నది. ఒటు చూడబోతే సర్కారాంధ్రులు యావ న్మందీనున్నా. మేం ప్రత్యే కాంధ్రకోసం చావనైనా చస్తా వనటాని ఘోర ప్రమాణం చేశారు. అదీగాక తెలంగాణాకోసం తాను ఏమని కోరుకుంటాడూ? ఆ తెలంగాణా వాళ్ళేకదూ అబ్బిగాడికి ఉద్యోగం పోయి నంతపని చేసి. తన కోడల్ని నానా అవా చ్యాలూ అన్నారు - కనీసం, అని ఉంటారు; అలాగని వేర్పాటు జరగ వలసిందేనూ అందామా అంటే ఇందిరాగాంధి ఏ మాత్రమూనున్నా లొంగివచ్చే లక్షణాలు కనిపించటంలేదు. ఇంకా లొంగి వచ్చే దేమిటి? రిజర్వు పోలీసుల్ని పంపి మారణ హోమమే చేయించేస్తున్నదాయిరి? ఆ శ్రీరామ చంద్రమూర్తి వారు తనకు ఇంత ఘోరపరీక్ష ఎందుకు పెడుతున్నారో సీత ప్పకు బోధపడలేదు.

దేన్ని గురించయినా ఒక నిర్ణయానికి రాలేనప్పుడు సితప్ప మహా ఆరాటపడి పోతాడు. తాను నిర్ణయానికి వచ్చిన మరు క్షణం ఆ సమస్య పరిష్కారమై పోయినట్టే సీతప్ప ఉద్దేశం. మాటవరసకి ఈ క్షణాన సీతప్ప విభజన జరగవలసిందేనా, లేదా ఏంత మాత్రమూ జరగకూడదూ. అని తేల్చుకున్నాడంటే మరుక్షణం సమస్యే లేదు. ఇందిరాగాంధీ నిశ్చింతగా ప్లేనెక్కి సకల దేశాలూనున్నా చుట్టి రావచ్చు. బసవిరెడ్డిగాని, బ్రహ్మానంద రెడ్డిగాని, మరో రెడ్డిగాని నిశ్చింతగా నిద్రపోవచ్చు. జనం ఊరేగింపులు పోవచ్చు. పోలీసులు వాళ్ళ తలలు పగలగొట్టొచ్చు. ఏమైనా జర గొచ్చు కాని సమస్య ఉందన్న బాధమాత్రం లేదు. సీతప్ప అనుభవంలో అన్ని సమ స్యలూ వాటికవే పరిష్కారమై పోతాయి. క్కలా వాటిని గురించి మనుషులు ఎటూ తెల్చుకోలేకపోవటం తప్ప మరేమీలేదు.

"అక్కడి రాచకార్యాలన్ని ముగీగానే అప్పనీ కోడల్నీ, పిల్లల్నీ ఇక్కడికి వచ్చే యని రాశారుగదా?" అన్నది రావమ్మ.

సీతప్ప గతుక్కుమని "రాసే - రాద్దా- ఇంకా రాయేలేదు. ఎందుకూ? ఇవాళో రేపో వాడే రాసాడువచ్చేస్తున్నావటాని," అన్నాడు.

"ఏం లేదు. మనవరాలిని. మనవణ్ణి చూడాలని ప్రాణం కొట్టుకుంటున్నది" అన్నది రావమ్మ.



"అలాగేనూ! కాదూ మరీ! మనోటీ. మరి టీనా? ఆదెప్పుడూ అంతేననుకో!" అంటూ సీతప్ప అయోమయంలో పడ్డాడు.

"పిల్లవాడు ముమ్మూర్తులా మీరే నటా!" అన్నది రావమ్మ.

"తప్పుతుందా ఏం? నేను అచ్చు మా తాతేననేవాడు. ఆయనకు కించిత్తు మెల్ల కన్నుండేది. నాకు బాగా గ్యాపకం! ఆయన పోయేటప్పటికే మోనున్నా, నాకు పూర్తిగా ఏడాది నిండిందిట."

సీతప్ప కొడుక్కి ఉత్తరం రాయనే లేదు. ఏ కారణంచేతనైనాగానీ, సత్యం రావటానికి పడకపోతే వాడు పితృవాక్య పరిపాలన చెయ్యనివాడవుతాడేమో! అంతవరకు వాడిప్పుడు కాకిచేత కబురు చేస్తే ఎగిరి వాలే స్థితిలో లేడాయిరి. అదీగాక, తన ఉత్తరం సంగతి తెలిసి అవతల అల్లుడూ, వియ్యంకుడూ కూడానున్నా, "ఈ సీతప్ప ఎంత దుర్మార్గుడు! దూరాభారంనుంచి రాకరాకొచ్చిన సత్యాన్ని నాల్రోజులైనా ఉండనియ్యకుండా వచ్చేమంటున్నాడు! అతను తన్నగా అక్కడికే వెళ్ళొంటే అది వేరే విషయం బుద్ధిపూర్వకంగా, స్వయానా ఇక్కడికొచ్చారాడు గదా!..." ఇలా అనుకుని పోగల్రు! సత్యం తనంతటే తను "ఇక్కడ ఇన్నాళ్ళాయి ఉన్నానుగదా. ఇంక నేను మా అమ్మనూ, నాన్ననూ చూసి తిరాలి!" అన్నట్టాయెనా, వాళ్ళు మరి మాట్లాడు వాడు అలా అంటాడు కూడానూ. ఎందుకనడూ! కడుపుతీపా, మరోటా?

ఇలా సీతప్ప కారణాల గుట్ట పేర్చి సత్యానికి ఉమ్మని రాయటం ఎగ్గొట్టేశాడు. రావమ్మ సేపుసేన్నితో మొరపెట్టుకుంది. శేషు పిన్ని ఖరాబు మనిషి. ఆవిడ దగ్గర శిక్షలు గిటవు. తన మనవడి చేత ఒక కార్డు తెప్పించి, దానిమీద రావమ్మ చెప్పినది చెప్పినటు రాసి. సత్యం ఎడ్రసుకు పోస్టులో పడేయించింది.

కార్డు అందిన పదో రోజున సత్యం పెళ్ళాంపిల్లలతో దిగాడు. పెద్దపిల్ల ఇప్పటికీ నీ పేరేమిటంటే "అవా" అంటున్నది.

"అవ్వా అనకూడదే. తల్లీ!" అన్నది రావమ్మ.

"నీకేం తెలీదుపో! అవ్వ కాదు, అవా! నేను తారనైపోతా! అప్పుడు నువు అంజలీదేవి వేషం వేద్దూగాని! ఏం?" అన్నది సత్యం కూతురు.



"భరతుని ఆగమనము"

చిత్రం : బి. పద్మారెడ్డి

రెండో వాడు - వాడి పేరు వెంకట సీతారామ వరప్రసాద్ — "హా! హా! అంజలీదేవి!" అంటూ ఎగతాళి చేశాడు. ఇద్దరు పిల్లలూ కలిసి రావమ్మకు అంజలీదేవి అని పేరు పెట్టారు. ఎప్పుడో అంజలీదేవిని "గొల్లభామ"లో చూసిన రావమ్మ లోలోపల చాలా సంతోషించింది.

వాళ్ళు సీతప్పను "పిచ్చితాతయ్యా" అని పిలవసాగారు. వాళ్ళ మేనమామ వరుసు వాళ్ళకు ఆమాట బాగా మప్పాడు. ఆ సంగతి సీతప్ప ఎరగడు. ఎరిగినా ఆయన చెయ్యగలిగి ఏమీలేదు.

"మీ మావగారూ, అత్తగారూ బాగున్నారా? మీ బావమరిది నీతో సరిగా ఉంటున్నాడా?" అని రావమ్మ కొడుకును అడిగింది.

"వాడు నాతో సరిగా ఉండటమేమిటి! నేనే, పోనీ పాపంగదా అని. వాణ్ణీ ఒక మనిషల్లే చూస్తున్నాను. పుస్తకాలు మూలబడ్డాయి. పెన్సు నడుపుకు బతుకుతున్నారు." అన్నాడు సత్యం ఈసడింపుగా.

"నాన్నా. నన్ను శ్రీకాకుళం బదిలీ చెయ్యటానికి బావగారు ఆలోచిస్తున్నారు" అని సత్యం చెబితే సీతప్పకు ఒళ్ళు పొంగిపోయింది.

"అది ఫస్టురా, సత్యం! వాళ్ళని చెప్పచ్చు కొట్టినట్టవుతుంది"

సత్యం నవ్వి. "ఎవళ్ళను. నాన్నా?" అని అడిగాడు.

ఎవళ్ళనో సీతప్పకు మాత్రం ఏం తెలుసూ? తీవ్రంగా ఆలోచించినమీదట తెలంగాణా వాళ్ళు, మనో నేత్రం ముందు మెదిలారు!

"ఆ తెలంగాణా వాళ్ళేకాదూ, మనకిష్టాలకన్నిటికీ కారణం?" అన్నాడు సీతప్ప.

"ఏం చెబుతాం! వాళ్ళ కష్టాలకన్నిటికి కారణం మనవేనంటున్నారు వాళ్ళు?"

"ఏమైనాగానీ, నువ్వింక ఆ ప్రాంతంలో ఉండేవద్దు. భద్రాచలం చెప్పినట్టు శ్రీకాకుళం వెళ్ళిపో. అంతే! అక్కడ నీకు ఏ పేచీలూ ఉండవు. జీవితం హాయిగా. ప్రశాంతంగా ఉండిపోతుంది. ఈ ఆంధ్ర గొడవలూ అవీ ఉండవు. నా మాటవిని నీవు శ్రీకాకుళం వెళ్ళటానికి ఒప్పేసుకో!" అన్నాడు సీతప్ప.

★